


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 10 జూన్ 2025 6 పేజీలు



## ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాలను
# త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- జూన్ 12న పండగ వాతావరణంలో పాఠశాలల పునఃప్రారంభం
- సీ.ఎస్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మహిళా సమాఖ్య కార్యకలాపాల నిర్వహణ కోసం ఆయా జిల్లాలలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, నవంబర్ నెల లోపు పూర్తి చేసేలా చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు తో కలిసి మంత్రి సీతక్క, బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను సమన్వయం చేసుకుంటూ నిర్దేశించు కున్న గడువు లోపు మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇచ్చే బాధ్యతలను మహిళా సంఘాలు సమర్ధవంతంగా నిర్వహించాయని, ఇప్పటికే 90 శాతం వరకు 12 లక్షల 83 వేల పైచిలుకు యూనిఫామ్ ల స్టిచ్చింగ్ పూర్తయ్యి ందని అభినందించారు. మిగతా పది శాతం పనులను కూడా వేగంగా జరిపించాలని, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరగాలని, ప్రజాప్రతినిధులను (మిగతా 2లో)


# ఇందూరును పట్టించుకోని కాంగ్రెస్

- రెండో మంత్రివర్గ విస్తరణలోనూ నో ఛాన్స్
- బోదన్ బంద్‌కు పిలుపు
- ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి దక్కకపోవడంతో నిరుత్సాహం
- రాజీనామాలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ నాయకులు...?

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**







ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఓ వెలుగు వెలిగిన జిల్లా... అటువంటి జిల్లాను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చులకనగా, నిర్లక్ష్యంగా చూస్తోంది. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లాలో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచారు. అయినప్పటికీ ఈ జిల్లా నుంచి మొదటి మంత్రి వర్గంలో ఎవరికీ చోటు దక్కలేదు. అయినా ఫర్వాలేదు రెండో మంత్రి వర్గ విస్తరణలో ఖచ్చితంగా జిల్లాకు ప్రాధాన్యత ఉంటుందని అందరూ బావిస్తు వచ్చినప్పటికీ రెండో మంత్రి వర్గ విస్తరణలోనూ మొండిచేయి దక్కింది. జిల్లాలో సీనియర్ ప్రజాప్రతినిధులుగా, మంత్రులుగా పనిచేసిన వారున్నారు. అందులో బోదన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కామారెడ్డి నుంచి షబ్బీర్ అలీలు గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రులుగా పని చేశారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన ఎన్నికల్లోనూ రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో మొదటి సారి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని వ్యవసాయ శాఖ మంత్రిగా నియమించారు. కాగా మరోసారి జరిగిన 2018 ఎన్నికల తరువాత రెండో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి సైతం మంత్రి పదవి దక్కింది. కాగా ప్రస్తుతం కాంగ్రెస్ అదికారంలోకి వచ్చిన తరువాత నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రాధాన్యతను పూర్తిగా తగ్గించారని జిల్లా వాసులతో పాటు కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి (మిగతా 2లో)



## పాఠశాలలు ప్రారంభం, వర్షాలతో
# జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రెండు రోజుల్లో పాఠశాలలు ప్రారంభమవుతున్న దృష్ట్యా జిల్లా అధికారుల అప్రమత్తంగా ఉండాలని అలాగే ఒక పక్క వర్షాకాలం ప్రారంభ సమయంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని దీనికి తోడు దోమల బెడద ఉంటుందని అధికారులు అందరూ తగిన జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సఙ్వాన్ తెలిపారు.జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమము లో భాగంగా కామా రెడ్డి కలెక్టరేట్‌లో టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా స్థాయి సమా వేశంలో కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. - జిల్లాలోని అన్ని గ్రామాలలో మండలాల కేంద్రాలలో దోమల బెడద లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో (మిగతా 2లో)





# ఆర్టీసీ బస్సు ఢీ

- తాత మనవడి దుర్మరణం

**సూర్య రాజంపేట**

టీవీఎస్ ఎక్సెల్ ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తాతా మనవడు మృతి చెందిన ఘటన రాజంపేట మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని (మిగతా 2లో)



## రైతులకు ఎలాంటి
# ఇబ్బందులు ఉండకూడదు

- నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా చర్యలు చేపట్టాలి
- అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సూర్యకామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభం అయిన సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సమీక్షా సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రైతులకు ఖరీఫ్ పంటకి విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదనీ, విత్తనాల కొరత ఏర్పడకూడదు అని నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా చర్యలు చేపట్టాలనీ అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలనీ రైతులకు ఏమైనా అపోహలు ఉంటే తొలగించాలని అన్నారు. యూరియా, డీఏపీ వంటి ఎరువుల కొరత రాకుండా చూడాలనీ అన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు, (మిగతా 2లో)



# ఇందూరును పట్టించుకోని కాంగ్రెస్

**(మొదటి పేజీ తరువాయి)**

నాయకులు పేర్కొంటున్నారు.

**- ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి దక్కకపోవడంతో నిరుత్సాహం**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యే లుగా ఉన్నారు. అందులో ఒకరు బోదన్ సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ భూపతి రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఉన్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ తరుఫుమ బాన్సువాడ ఎమ్మెల్యే గా గెలిచిన పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ లో చేరారు. ఆయన చేరిన కొన్ని రోజులకు ఆయన ప్రభుత్వ వ్యవసాయ సలాహాదారు పోస్టును కట్ట బెట్టి ప్రమోషన్ కల్పించారు. కాగా కామారెడ్డిలో ఎన్నికలలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పోటీ చేయాల్సి రావడంతో కామారెడ్డి నియోజకవర్గం నేత, మాజీ మంత్రి షబ్బీర్ అలీ అధిష్టానం సూచనతో ఇక్కడ తప్పుకొని నిజామాబాద్ అర్బన్ లో పోటీ చేసి ఓటమి చెందారు. అయితే రేవంత్ రెడ్డి కోసం త్యాగం చేయడంతో ఆయనకు ప్రభుత్వ సలాహాదారుగా నియమించినప్పటికీ రెండో మంత్రి వర్గ విస్తరణలో మైనారిటీ కోటా లో ఖచ్చితంగా తనకు మంత్రి పదవి ఖాయం అని భావించినప్పటికీ అది జరగలేదు. దీంతో కామారెడ్డిలో నూ కాంగ్రెస్ క్యాడర్ కొంత నిరాశలో ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అటు సుదర్శన్ రెడ్డి, ఇటు షబ్బీర్ అలీలు మంత్రులుగా వ్యవహరించారు. కాగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీని వీడకుండా ఉన్నారు. అటువంటిది నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి దక్కకపోవడంతో కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

**- నేడు బోదన్ బంద్ కు పిలుపు...!**

బోదన్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గా గెలుపొందిన సుదర్శన్ రెడ్డి పార్టీలో సీనియర్ నేత, మాజీ మంత్రి అటువంటి నాయకునికి సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఇప్పటికే ఆయా పార్టీ పదవులకు మూకుమ్మడి గా రాజీనామా చేసి హైదరాబాద్ తరలివెళ్లారు. అయితే పార్టీ ని అంటిపెట్టుకొని కష్టకాలంలో ఉన్న వారికి కాకుండా ఎన్నికల ముందు వచ్చిన వారికి మంత్రి వర్గంలో చోటు ఇవ్వడంపై కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ నాయకుడిని విస్మరించడాన్ని నిరసిస్తూ... మంగళవారం బోదన్ బంద్ కు పిలుపునిచ్చారు. కాగా ఇప్పటికే అటు రాష్ట్ర స్థాయిలోని నాయకులు సుదర్శన్ రెడ్డి ఇంటికి చేరుకొని బుజ్జగించినప్పటికీ ద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం తమ నాయకుని సేవలను గుర్తించకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కాగా కామారెడ్డి నియోజకవర్గంలో సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ లోనే కొనసాగుతూ వస్తున్న షబ్బీర్ అలీకి కూడా మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని భావించినప్పటికీ ఆయనకూ కల్పించలేదు. వాస్తవానికి ఇప్పుడు ఉన్న నాయకులలో వీరిద్దరే పార్టీలు మారకుండా కాంగ్రెస్ కష్టకాలంలో కృషి చేశారు. అటువంటి నాయకులను విస్మరించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో కొంత అసహనం వ్యక్తం అవుతోంది.

**- రాజీనామాలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ నాయకులు**

ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి రాకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు పార్టీ పదవులకు రాజీనామాలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇందూరుకు మొండి చేయిచ్చి కాంగ్రెస్ అధిష్టానం నిజామాబాద్ ను అగౌరవపరిచిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగురు మంత్రులను భర్తీ చేయాల్సివుండగా కేవలం ముగ్గురితోనే సరిపెట్టారు. ఈ విస్తరణకు దాదాపు రెండేళ్లు కావోస్తుంది. ఒకవేళ మరో విస్తరణలోనైనా అవకాశం ఉంటుందా అని అనుకున్న మరో విస్తరణ ఇప్పట్లో కష్టమన్నట్లుగానే ప్రభుత్వ తీరు కన్పిస్తుంది. కాగా అటు రంగారెడ్డి జిల్లా..ఇటు నిజామాబాద్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లాలను పూర్తిగా విస్మరించడం సరైంది కాదని పేర్కొంటున్నారు. ఏది ఏమైన కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయమా..! రాష్ట్రంలో మరెవరైనా నాయకులు అడ్డు పడుతున్నారా తేలీదు గానీ ఇందూరుకు దక్కాల్సిన గౌరవం మాత్రం దక్కలేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించి ఇందూరుకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరుతున్నారు..

# ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సమన్వయము చేసుకుని విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, విష సర్పాలు, క్రిమి కీటకాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా అంగన్వాడీలను బలోపేతం చేయాలని, అవసాన దశలో ఉన్న సెంటర్లను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు. అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల అనేక కుటుంబాలు బాగు పడతాయని మంత్రి సూచించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ వారిని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని అన్నారు. మహిళలు వ్యాపారాల నిర్వహణ కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీల వల్ల ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాలలో వారిని విరివిగా చేర్పిస్తూ, మహిళా సాధికారత సాధన లక్ష్యానికి చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి పది రోజుల్లో గుర్తించాలని గడువు విధించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, 100 శాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల మంది ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతులపై విజయవంతంగా శిక్షణ అందించామని అన్నారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ బడులను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, పనితీరు మెరుగుపడేలా, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ, డీపీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, ఏపీడీ రవీందర్, ఐకెపి డీపీఎం సాయిలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీ

**(మొదటి పేజీ తరువాయి)**

బస్వన్నపల్లి గ్రామానికి చెందిన దోమకొండ నడిపి రాములు(52) తన మనవడు శ్రీహాన్స్(4)కు కుక్క కరవడంతో రాజంపేట పీహెచ్‌సీకి టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్లారు. పీహెచ్ సీలో వైద్యుల పరీక్షల నిమిత్తం తిరిగి వెళ్తుండగా.. రాజంపేట వైపు వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఎక్సెల్ వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో బస్సు కింద ఎక్సెల్ వాహనం ఇరుక్కుపోవడంతో తాత మనవడు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. బస్సు టైరు కింద రాములు ఇరుక్కు పోగా మనవడు శ్రీహాన్స్ పక్కకు ఎగిరిపడ్డాడు. బస్సు కింద ఇరుక్కున్న వాహనాన్ని జేసీబీ సాయంతో బయటకు తీశారు. సమాచారం తెలియడంతో గ్రామస్తులు పెద్దఎత్తున రాజాంపేటకు చేరుకున్నారు. తాత మనవడి మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# పాఠశాలలు ప్రారంభం, వర్షాలతో,జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామస్థాయిలో దోమల నివారణ చర్యల కొరకు పాటించవలసిన జాగ్రత్తల గురించి డిపిఓ ఆధ్వర్యంలో ఎండిఓ లు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయమని సూచించారు పాఠశాలలు ప్రారంభమవుతున్న దృష్ట్యా ప్రతి గ్రామంలో పాఠశాలలు అంగన్వాడి సెంటర్లలో పరిసరాల పరిశుభ్రత ఉండేలాగా తగు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా అభివృద్ధి అధికారి లకు ఆదేశాలు జారీ చేశారు. అలాగేజిల్లా వైద్యాధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశానికి జిల్లా పంచాయతీ ఆఫీసర్, జిల్లా విద్యాధికారి, జిల్లా సంక్షేమ అధికారి , మిషన్ భగీరథ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి తదితరులు హాజరయ్యారు.జిల్లాలో విస్తృతంగా అధికారులు పర్యటించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని డి.పి.ఓ., డి.ఈ.ఓ., డి.డబ్ల్యు. ఓ. గార్లకు సూచించారు.... ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు , డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ.లు , వైద్య శాఖ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు

**(మొదటి పేజీ తరువాయి)**

ఎరువుల కొరత , విత్తనాల కొరత వంటి ఏ సమస్య రావొద్దని అధికారులకు సూచించారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పాఠశాలలు జూన్ 12 నుండి ప్రారంభం అవుతున్నందున పాఠశాల యొక్క స్థితిగతులను మండల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవోలు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా పెంచల మంజూరు తదితర అంశాలపై అర్జీలు ఈరోజు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 50 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్ కామారెడ్డి ఆర్ డి ఓ వీణ అలాగే ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ప్రజావాణిలో ఫిర్యాదు..

**సూర్య- నవీపేట్**



అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించగా స్థానిక నాయకులు అర్హులని కాదని అనర్హులకు ఇల్లు మంజూరు చేశారని మండలకేంద్రంలో గల దర్యాపూర్ కు చెందిన కొంతమంది సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సొంత ఖాళీ స్థలం ఉండి నిరుపేదలమైన మాకు స్థానిక నాయకులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోవడంతో మండల కేంద్రంలో నాలుగు రోజులు నిరాహార దీక్ష చేపట్టామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కు తెలుపగా స్పందించిన ఆయన అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో పులింటి నర్సింలు, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా దశాబ్ది వేడుకల్లో ఆశాకార్యకర్తలు

**సూర్య- బాన్సువాడ రూరల్.**

అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ డైరెక్టర్ ఆదేశంతో 11వ, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు,యోగా దశాబ్ది ఉత్సవ వేడుకలు బాన్సువాడలో నిర్వహిస్తు న్నారు. కామారెడ్డి జిల్లా ఆయుష్ విభాగం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్ పర్యవేక్షణలో చారిత్రాత్మకంగా నిర్వహించాలనే సంకల్పంతో బాన్స్ వాడ ఆయుష్ విభాగం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ప్రభుత్వ యునాని వైద్యశాల అధ్వర్యంలో యోగా ప్రశిక్షకులు వొట్లం శ్రీనివాస్ గౌడ్ యోగాపై అవగాహన కల్పించారు. నిత్యయోగ సాధన, బాన్సువాడ తో పాటు పక్క



మండలాల ఆశా కార్యకర్తలు, కమ్యూనిటి వాలంటీర్లతో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దయానంద్ సహకార భాగస్వామ్యంతో కొనసాగించారు. కామన్ యోగా ప్రోటోకాల్ (CYP) అవగాహన తో పాటు ప్రతి ఒక్కరు వారి సందేహాలను అడిగితెలుసుకున్నారు. సాధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్చించారు. ప్రతి ఒక్కరిపై యోగా యొక్క విశేష ప్రభావం కలిగించడానికై అందరూ తమ వంతుగా ఉత్సాహంతో గొప్ప సంకల్పంగా భాధ్యత తీసుకుంటామని ఈ సందర్భంగా ఆశకారకర్తలు పేర్కొన్నారు.శారీరక దీర్ఘకాలిక రుగ్మతలను ఆసనాల ప్రయోగంతో సరిచేయవచ్చుని, ప్రాణాయమ ప్రయోగాలతో వంశపారంపర్య రోగాలను సైతం సరిచేయవచ్చుని, మానసిక స్థిరతకు, ఇంద్రియ నిగ్రహానికి,ప్రత్యాహార సాధనగురించి తెలుసుకోగలగాలన్నారు. శారీరక సౌకర్యం కోసం మానసిక శాంతికై ధారణ ధ్యాన పద్ధతులు దోహదపడతాయన్నారు. ఆహారం, విహారం విచారం క్రమశిక్షణ సమయపాలన ఇలా అన్ని విషయాలను అవగాహన పర్చుకొని "ఆరోగ్య భారతాన్ని" సాధించడానికి తమ వంతు కృషి భాధ్యతగా సంతోషంగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల కళ్యాణ మహోత్సవం

**- జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు**

**- 700 మందికి అన్న ప్రసాద వితరణ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల కళ్యాణ మహోత్సవాన్ని ప్రణయ దాసాజీ గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవ ంగా నిర్వహించడం జరిగిం ది. గణపతి పూజ,గౌరీ పూజ,పాదుక పూజా కార్యక్రమం,అమ్మ భగవాన్ కల్యాణ మహోత్సవాన్ని భక్తుల కోలాహలం మధ్య నిర్వహించడం జరిగి ంది.ఈ రోజును బాంధవ్యాల దినోత్సవం గా నిర్వహించడం జరిగింది.ఈ కళ్యాణ కార్యక్రమానికి దాతలుగా డాక్టర్ నాగేశ్వరరావు సులోచన ఎల్లారెడ్డి, లైఫ్ హాస్పిటల్ ఎండి ముజీబుద్దిన్,శ్రీ ఆర్యభట్ట విద్యాసంస్థల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి,చీకోటి వెంకటేష్ విజయ నిజామాబాద్, మ్యాడం వెంకటేష్ హేమలత,వసుధ హెూటల్ వేణువాణి,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్,పబ్బ స్వప్న వేణు,కామారెడ్డి న్యూరో హాస్పిటల్ నిర్వాహకులు చీకోటి అశోక్,పులగం రాఘవరెడ్డి లు సహకరించడం జరిగింది.దాతలకు ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్,డాక్టర్ బాలు,ఎర్రం సూర్యకాంతం, దిగంబర్,పప్పుల శ్రావణి,పబ్బ జ్యోతి,పాత స్వరూప లు పాల్గొనడం జరిగింది.

## భూభారతి ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం

**సూర్య- బిక్కనూర్**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన భూభారతి ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మార్వో సునీత చెప్పారు. సోమవారం మండలంలోని జంగంపల్లి రైతు వేదికలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులను ఎమ్మార్వో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లిఖిత్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- డిప్యూటీ తాహసిల్దార్ రోజారెడ్డి**

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, డిప్యూటీ ఎమ్మార్వో రోజారెడ్డి రైతులకు వివరించారు. సోమవారం మండలంలోని బస్వాపూర్ రైతు వేదికలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 11న కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగంలో కల్పించేందుకు ఈనెల 11న బుధవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉపాధి కల్పనా కార్యాలయంలో జాబ్ మేళా ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని ఉపాధి కల్పన శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ కంపెనీ కామారెడ్డి లో పనిచేయుటకు ఐదు పోస్టులు 5 హైదరాబాదులో పనిచేయుటకు పోస్టు 15 మొత్తం 20 పోస్టులకు గాను ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించబడును అభ్యర్థుల వయసు 18 నుండి 35 సంవత్సరాల వరకు గల నిరుద్యోగ యువతీ యువకులకు ఈ అవకాశం కలదని ఆయన తెలిపారు విద్యార్హతలు డిఫార్మసీ ఎం ఫార్మసీ మరియు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ అర్హత ఉండవలెను ఈ ఉద్యోగులకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా తో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు సంబంధిత సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని ఉపాధి కల్పనాధికారి తెలిపారు. మరింత సమాచారం కొరకు 8247 656 356, 767197 4009 నంబర్లను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## వర్షాకాలంలో తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలి

**-మండల సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ వంశి**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వర్షాకాలంలో తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సంగెపు వంశి అన్నారు.ఆయన సోమవారం ఒక ప్రకటనల్లో తెలిపారు.తమ పిల్లల్ని కరెంటు స్తంభాలు విద్యుత్ వైర్లు ట్రాన్స్ఫర్లు తాకకుండ, ఉధృతంగా ప్రవేహించే చెరువులు వాగులు వద్దకు వెళ్లకుండా చూడాలని తల్లి, దండ్రులకు సూచించారు.పాత గోడలు పాత ఇల్లు కూలే స్థితిలో ఉంటే ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వర్షాలు పడేటప్పుడు పిల్లల్ని బయటకు పంపకుండా తల్లి,దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## భారీ వర్షానికి డిగ్రీ కళాశాల కూలిన ప్రహరీ గోడ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కామారెడ్డి డిగ్రీ కళాశాల నిర్మించిన ప్రహరీ గోడ ఎన్జీవోస్ కాలనీ వైపు వెళ్లే రోడ్డు మార్గంలో ఒక్కసారిగా ప్రహరీ గోడ కుప్పకూలడంతో రోడ్డుపై వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా రోడ్డుపై పడడంతో పెద్ద ప్రమాదం తప్పింది కళాశాల మైదానంలో నిలిచిన నీరు మొత్తం మైదానం వెనుక వైపు ఉన్న కాలనీలోకి ఇచ్చేది అదే రోడ్డు గుండ మెడికల్ కళాశాల దేవునిపల్లి గ్రామాలకు వాహనాలు వెళుతుంటాయి రోడ్డుపై గోడ కూలిపోవడంతో సమాచారం తెలుసుకుందాం మున్సిపల్ సిబ్బంది అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో రోడ్డుపై పడిపోయిన గోడను తొలగించారు. దీంతో వాహనదారులు యధావిధిగా వెళ్లేందుకు రహదారిని సిద్ధం చేశారు. ప్రహరీ గోడ నిర్మాణం చేసి న కొద్ది రోజులకే గోడ పడిపోవడంతో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమని కాలనీవాసులు పేర్కొన్నారు ఈ విషయమై స్పందించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయకుమార్ వెంటనే ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎంపీడీవో

**సూర్య నిజాంసాగర్**



మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఎంపీడీవో గంగాధర్ పంపిణీ చేశారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు ఇండ్లు లేని అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి బీమ్ రావు,గాండ్ల రమేష్,అనీస్, కరోబార్ సాయిలు,రాములు, జమీల్, రాజు,వెంకటేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు తహసిల్దార్

**సూర్య నిజాంసాగర్**



గ్రామాల్లో రైతుల భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సదస్సు లను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బిక్షపతి అన్నారు. సోమ వారం బ్రాహ్మణపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహసీల్దార్ బిక్షపతి మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే తెలుసుకొని పరిష్కరించాలనే మంచి ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, రెవెన్యూ సిబ్బంది, అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలి

**-ఆర్డీవో రాజేంద్ర కుమార్**

**సూర్య- నవీపేట్:**

ధరణి పోర్టు లోటుపాట్లను భూభారతి చట్టంతో పరిష్కరించనున్నామని కాబట్టి భూ సమస్యలు ఉన్న వ్యవసాయదారులు రైతు సదస్సులను ఉపయోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్డిఓ రాజేంద్ర కుమార్ అన్నారు. సోమవారం మండలంలో గల మహంతం, నారాయణపూర్ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా నారాయణపూర్, మహంతం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ గ్రామ సభను ఆర్డీవో రాజేంద్రకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రెవెన్యూ సిబ్బంది గ్రామాలోకి వెళ్లి కోర్టు కేసులు, సాదాబైనామాలు, గ్రామకంఠం, ఆబాది వంటి భూ సమస్యలను వేర్వేరుగా నమోదు చేసి వాటి పరిష్కారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భూ భారతి చట్టం ప్రకారం 60 నుంచి 90 రోజుల్లోగా సమస్యను బట్టి తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తామన్నారు. మహంతం గ్రామ రెవెన్యూ సదస్సులో 55 దరఖాస్తులు రాగా నారాయణపూర్ గ్రామ రెవెన్యూ సదస్సులో 28 దరఖాస్తులు వచ్చాయని తాహసిల్దార్ వెంకటరమణ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో ఉప తాహాసిల్దార్ రంజిత్ కుమార్ తో పాటు రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మెన్

**సూర్య- బాన్సువాడ రూరల్**



నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు శుభాకాం క్షలు తెలిపారు. హైదరా బాదులో సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్చంతో సత్కరించారు. ఆయనతోపాటు అగ్రో ఎం డి శ్రీ రాములు, జనరల్ మేనేజర్ యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇందూర్ విద్యార్థికి దక్కిన గౌరవం!!

**- పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచినందుకు 20వేల రూపాయల స్టయిఫండ్ గోల్డ్ మెడల్**
**- సర్టిఫికెట్ అందజేసిన కృష్ణా జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధికామారెడ్డి**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యంత ప్రతిభ నైపుణ్యం కలిగిన నిజామాబాద్ విద్యార్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో సోమవారం గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ 20వేల రూపాయల స్టైఫండ్ కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గారి చేతుల మీదుగా నిజామాబాద్ పట్టణానికి చెందిన చాట్ల ఆదిత్య సాయి కి అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలు 2025 విడుదలవడం జరిగింది. దీనికి సంబంధించి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సహించడానికి విద్యార్థులను విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం "షైనింగ్ స్టార్స్" అనే ప్రోగ్రాం ద్వారా వాళ్ళ ప్రతిభను



గుర్తించి ప్రోత్సహించిగోల్డ్ మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల స్టైఫెండ్, కృష్ణా జిల్లా కలెక్టర్, డీకే బాలాజీ ఐఏఎస్ జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మప్రముఖ రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థుల కు నగదు ప్రభుత్వం గోల్డ్ మెడల్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా పట్టణానికి చెందిన చాట్ల ఆదిత్య సాయి 600/594 మార్కులు సాధించినందుకు గాను గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల స్టైఫెండ్ చెక్కు రూపంలో ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చాట్ల ఆదిత్య సాయి తండ్రి చాట్ల రవి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి వారిలో ఉన్న ప్రతిభ నైపుణ్యాన్ని వెలికితీయ డానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంచుకున్న విధానం చాలా హర్షించ దగిన విషయమని ఆదాబ్ హైదరాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు.ప్రతిభకు గీటురాయి పరీక్షలు ఇలాంటి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో నా కుమారుడు ర్యాంకు సాధించడం నా కుటుంబానికి ఎంతో ఆనందం గా ఉందని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తండ్రి మందలించాడని - పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మ హత్య

**సూర్య - మోపాల్**



నిర్మల్ జిల్లా నరసాపురం గ్రామానికి చెందిన సిందే శివకుమార్ (17) నిజామాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో రెండవ సంవత్సరం చదువుతున్నాడు. అయితే సెకండ్ సెమిస్టర్ లో రెండు సబ్జెక్టులు, థర్డ్ సెమిస్టర్ రెండు సబ్జెక్టులు, పోర్త్ సెమిస్టర్ లో రెండు సబ్జెక్టులు పెయిల్ అయ్యాడు. ఈ విషయం పై మంచిగా చదువుకొమ్మని తండ్రి మందలించాడు. వారం క్రితం సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి నిజామాబాద్ వచ్చాడు. అయితే ఈ నెల 6 మధ్యాహ్నం తాను ఉంటున్న హాస్టల్ నుంచి దాసునగర్ గ్రామ శివారు కు వచ్చి గడ్డి మందు తాగి తిరిగి హాస్టల్ కు వెళ్లగా అక్కడ వాంతి చేసుకున్నాడు. అతని స్నేహితులు గమనించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు మాక్లూర్ ఎస్సై తెలిపారు.

## నిశ్చితార్థ శుభకార్యంలో పాల్గొన్న నాయకులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ రెడ్డి సంఘ మాజీ అధ్యక్షుడు నాగర్తి సాయిరెడ్డి- భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె రితిక నిశ్చితార్థం రాజశేఖర్ రెడ్డితో సోమవారం స్థానిక రెడ్డి కళ్యాణం మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ శుభకార్యానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, సొసైటీ చైర్మన్ భూమి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, రెడ్డి ఐక్యవేదిక కో కన్వీనర్ చంద్రారెడ్డి, నాయకులు తక్కల్ల బాపురెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాణాల అమృత రెడ్డి, అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ వాహాబ్, పరుమల్ల గ్రామ మాజీ సర్పంచ్ మన్నె గంగయ్య లు సోమవారం ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రె స్ పార్టీ చేరారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఎల్లా రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నార గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండల సమన్వ య కమిటీ సభ్యుడు సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు సుప్పాల రాజు, సాయిరాం, షాదుల్లా,బైరయ్య, ఖాసిం,కిరణ్ తదితరులు ఉన్నారు.

## పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంబానికి అమిత్ షా రాక

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నట్లు ఎంపీ ధర్మపురి అరవిండ్ తెలిపారు. సోమవారం జాతీయ పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి తో కలిసి ఢిల్లీలో హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. కార్యాలయ ప్రారంబోత్సవ అధికార ఆహ్వానాన్ని అంద చేశారు. ఈ సందర్బంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ కార్యాలయ ప్రారంభోత్సవంతో పాటు పసుపు బోర్డు అధికారిక లోగోను కూడ ఆవిష్కరిస్తారని పెర్కన్నారు. ఈ కార్యక్రమంలో జూన్ చివరి వారంలో ఉంటుందని స్పష్టం చేశారు. కాగా నిజామాబాద్ లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని జాతీయ జాతీయ పసుపు బోర్డు కు కేటీయిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిన విషయం తెలిసిందే.

## గఫూర్ శిక్షక్ ను అభినందించిన జూకంటి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




గఫూర్ శిక్షక్ రాసిన యుద్ధ గీతం దీర్ఘ కవిత ఎంతో బాగుందని ప్రస్తుత సమాజంలోని సమస్యలను దేశంలో ప్రస్తుతం నెలకొన్న ఉత్కంఠతను సమాజ పౌరులుగా మనం నెరవేర్చాల్సిన బాధ్యతను ఈ పుస్తకంలో గఫూర్ శిక్షక్ చాలా చక్కగా వివరించారని ప్రముఖ కవి రచయిత జూకంటి జగన్నాథం అన్నారు. సోమవారం గఫూర్ శిక్షక్ జూకంటిని కలిసి యుద్ధ గీతం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జూకంటి మాట్లాడుతూ నిబద్ధతగా కవిత్వాన్ని రాస్తూ కవిగా గఫూర్ శిక్షక్ మంచి పేరును సంపాదించాడని గతంలో చైతన్య వసంతం గుండెలవిసినచోట ధైర్య కవచం లాంటి మేటి కవితా సంపుటాలను అందించిన గఫూర్ శిక్షక్యుద్ధ గీతం పుస్తకం లో జనం వైపు నిలబడి సమాజానికి పనికి వచ్చే మంచి కవిత్వాన్ని రాస్తున్నాడని దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సామాజిక కోణంలో విశ్లేషణ చేసి రాసిన ఈ కవిత్వంలో ఎన్నో భావాలు ఉన్నాయని సమస్యలను ప్రస్తావించిన తీరు ప్రశంసనీయమని సమాజంలో నేడు నెలకొన్న రుగ్మతలను తొలగించాల్సిన అవసరం ఉన్నదని యుద్ధ గీతం పుస్తకం అందరూ చదవదగినదని అన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- తహసీల్దార్ ఆకుల శేఖర్**

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజీలి గ్రామంలో సోమవారం తహసీల్దార్ ఆకుల శేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.అనంతరం రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిం చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగన్న, శ్రీనివాస్, సలీం, గంగారెడ్డి,హరీష్,ఇస్మాయిల్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి

**- సాయిలు యాదవ్**

**సూర్య- బాన్సువాడ**



యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే రాజకీయలాలో ప్రక్షాళన జరుగుతుం దని, ప్రత్యక్షరాజకీయాల్లోకి యువకులు రావాలని సాయిలు యాదవ్ అన్నారు ..స్థానిక సంస్థ ఎన్నికల్లోపోటీ చేయడానికి ఇప్పటి నుంచే పలువురు యువకులు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్నారు. బాన్సువాడ మండలం ఇబ్రహీం పేట్ గ్రామానికి చెందిన వీరబోయిన సాయిలు యాదవ్పలుసంవత్సరాలుగా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈసారి స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాటపడుతున్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీలో పలు పదవులు చేపట్టిన ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. దేశాయిపేట సొసైటీ డైరెక్టర్ గా, ఆత్మ కమిటీ సభ్యునిగా, పార్టీ ఉపాధ్యక్షు డిగా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే ఈసారి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆయన ఆసక్తి చూపుతు న్నారు. ఎన్నికలకు ఇంకా నోటిఫికేషన్ రాకముందే తమదైన శైలిలో ముందు కు సాగుతున్నా రు .బాన్సువాడ నియోజకవర్గంలోనిలోని పలువురు యువకులు ఈ సారి రాజకీయరంగంలోకిఅడుగుపెట్టితమసత్తాచాటాలనితహతహతాలాడుతున్నారన్నారు. విద్యావంతులు, యువకులురాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడే గ్రామాలుఅభివృద్ధిపథంలోకిముందుకువెళతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో పెద్దల ఆశీర్వాదం, గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ బరిలో ఉంటాను అన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన మండల నాయకులు

**సూర్య- నవీపేట్:**



కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకులు సోమవారం హైదరాబాద్ తన నివాసంలో మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. రెండవ విడతలో మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ఆశపడి, నిరాశ చెందిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంత్రి పదవి పై స్పందిస్తూ ఈసారి మంత్రివర్గ విస్తరణలో తప్పకుండ చోటు కల్పిస్తామని కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు వాగ్దానం చేశారని, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారితో అన్నారని తెలిపారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నవీపేట్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నేతికుంట భగవాన్, నేతికుంట గోపాల్, చల్ల రవీందర్, వసంత్ గంగాధర్ ఉన్నారు.

## ముచ్చటగా మూడు తరాలను చూసి వృద్దురాలు మృతి

**సూర్య- నవీపేట్**



మండలంలో గల నాళేశ్వర్ గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలైన పుప్పాల బుచ్చవ్వ (108) సోమవారం తెల్లవారుజామున మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. ఆమె మూడు తరాల వారసులను కండ్లరా చుసినట్లు కుటంబీకులు తెలిపారు. ఆమె మృతి చెందేంత వరకు ఆమె పనులను ఆమె చేసుకునేదని ఏ పనికైనా ఇతరులపై ఆధారపడకుండా చురుకుగా ఉండేదని అన్నారు. వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై సోమవారం తెల్లవారుజామున మృతి చెందిందని తెలిపారు. ఆమెకు వారం రోజుల క్రితం వరకు ఎలాంటి కాళ్ళ కీళ్ల నొప్పులు లేకుండా పూర్తిగా ఆరోగ్యంగా ఉండేదన్నారు. బుచ్చవ్వ కు నలుగురు సంతానం. ముగ్గురు కోడుకులు, కూతురు ఉన్నారన్నారు. వీళ్ళ పిల్లల పిల్లలను చూసి బుచ్చవ్వ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గుర్తు తెలియని అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ

**సూర్య ఇందూర్**



నగరంలోని దేవి దియేటర్ ప్రక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని ఓ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 1వ ఠాణా పోలిస్ సిబ్బంది అనుమతితో నేడు ఈ అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, కోశాధికారి జయదేవ్ వ్యాస్, నరేష్ రెడ్డి, 1వ ఠాణా పోలిస్ సిబ్బంది రాజ్ గోపాల్ పాల్గొన్నారు

# బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా





చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు లేకుండా చేస్తాం

**- స్థానిక సంస్థలు డెడ్ లైన్..**

**సూర్య- నవీపేట్:**



శనివారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఏకైక సీనియర్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి వర్గంలో చోటు లభించకపోవడంతో అధిష్టానం పై తీవ్ర అసంతృప్తి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ముక్కుమ్మడిగా రాజీనామాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎంతోమంది నాయకులను ఎమ్మెల్యేలుగా గెలిపించిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని అలాంటి వ్యక్తిపై లోలోపల కుట్రలు పన్నుతు మంత్రి పదవి రాకుండా చేసిన కొంతమంది కాంగ్రెస్ లో ఉన్నారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి మచ్చలేని నాయకుడిగా సుదర్శన్ రెడ్డి ఉన్నారని అలాంటి వ్యక్తికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోపు మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోతే మొత్తం నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేకుండా చేస్తామని అధిష్టానానికే హెచ్చరికలు జారీ చేశారు. రాజీనామా సమర్పించిన వారిలో నవీపేట్, రెంజల్, ఎడపల్లి, బోధన్, సాలూరు కు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల నిరసన

**సూర్య- బాన్సువాడ**



ఆంధ్రప్రదేశ్ లో సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్ట్ హేయనియమని, అతన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బాన్సువాడ పట్టణంలోని అంబెడ్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో సోమవారం జర్నలిస్టులు, ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నాయకులు లతీఫ్, ప్రజా సంఘాల నాయకులు ఖలీల్, దుబాస్ రాములు, రవీందర్లు మాట్లాడుతూ,ఏపీలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాస్ రావును అరెస్ట్ చేయడం అన్యాయమని, వెంటనే అతన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ప్రభుత్వాలకు మనుగడ ఉండదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు అంబల్వార్ రాజు, గంట చంద్రశేఖర్, బర్ల సుధాకర్, హైమద్,ప్రచేతన్ కుమార్, యండమూరి వరప్రసాదరావు, మారిశెట్టి హనుమాన్లు, సతీష్, యూనుస్, ప్రమోద్ రెడ్డి, సలీం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల లారీ బోల్తా

**సూర్య మాక్లూర్**

మండలంలోని చిక్లీ గ్రామ శివారులో వడ్ల లారీ బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం నందిపేట్ నుండి నిజామాబాద్ వైపు రైస్ మిల్లుకు లోడుతో వెళ్తుండగా చిక్లీ శివారులో బోల్తా పడడం జరిగింది.ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.వేరే లారీలోకి ధాన్యం సంచులని లోడ్ చేసుకొని జేసీబీ సహాయంతో లారీని లేపి తీసుకువెళ్ళడం జరిగింది.

## ఈనెల 11న కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగంలో కల్పించేందుకు ఈనెల 11న బుధవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉపాధి కల్పనా కార్యాలయంలో జాబ్ మేళా ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని ఉపాధి కల్పన శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ కంపెనీ కామారెడ్డి లో పనిచేయుటకు ఐదు పోస్టులు 5 హైదరాబాదులో పనిచేయుటకు పోస్టు 15 మొత్తం 20 పోస్టులకు గాను ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించబడును అభ్యర్థుల వయసు 18 నుండి 35 సంవత్సరాల వరకు గల నిరుద్యోగ యువతీ యువకులకు ఈ అవకాశం కలదని ఆయన తెలిపారు విద్యార్హతలు డిఫార్మసీ ఎం ఫార్మసీ మరియు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ అర్హత ఉండవలెను ఈ ఉద్యోగులకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా తో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు సంబంధిత సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని ఉపాధి కల్పనాధికారి తెలిపారు. మరింత సమాచారం కొరకు 8247 656 356, 767197 4009 నంబర్లను సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## వర్షాకాలంలో తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలి

**-మండల సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ వంశి**

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వర్షాకాలంలో తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సంగెపు వంశి అన్నారు.ఆయన సోమవారం ఒక ప్రకటనల్లో తెలిపారు.తమ పిల్లల్ని కరెంటు స్తంభాలు విద్యుత్ వైర్లు ట్రాన్స్ఫర్లు తాకకుండ, ఉధృతంగా ప్రవేహించే చెరువులు వాగులు వద్దకు వెళ్లకుండా చూడాలని తల్లి, దండ్రులకు సూచించారు.పాత గోడలు పాత ఇల్లు కూలే స్థితిలో ఉంటే ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వర్షాలు పడేటప్పుడు పిల్లల్ని బయటకు పంపకుండా తల్లి,దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎంపీడీవో

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఎంపీడీవో గంగాధర్ పంపిణీ చేశారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు ఇండ్లు లేని అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి బీమ్ రావు,గాండ్ల రమేష్,అనీస్, కరోబార్ సాయిలు,రాములు, జమీల్, రాజు,వెంకటేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పెంచేందుకే బడి బాట

**- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని రూరల్**




ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకే ప్రభుత్వం బడి బాట కార్యక్రమం నిర్వహిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం పుట్టపాక ప్రాథమిక పాఠశాల అద్వర్యంలో సోమవారం గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవహగాహన కల్పించారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ పిల్లల తల్లి తండ్రుల్లో చైతన్యం తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ,'బడి ఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికే ప్రభుత్వం బడిబాట నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ, తదితర వాటిని ఉచితంగా అందిస్తుందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు. విద్యాపరంగా కృషి చేస్తున్న ఆయన ఆశయాలకనుగుణ%శీ% గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, కావున పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ షిప్ అవార్డు రాగా దాన్ని కొత్త శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, పంచాయతి కార్యదర్శి సరిత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, సిఏలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**- సాయిలు యాదవ్**

**సూర్య- బాన్సువాడ**

యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే రాజకీయలాలో ప్రక్షాళన జరుగుతుం దని, ప్రత్యక్షరాజకీయాల్లోకి యువకులు రావాలని సాయిలు యాదవ్ అన్నారు ..స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇప్పటి నుంచే పలువురు యువకులు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్నారు. బాన్సువాడ మండలం ఇబ్రహీం పేట్ గ్రామానికి చెందిన వీరబోయిన సాయిలు యాదవ్పలుసంవత్సరాలుగా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొం టున్నారు. ఈసారి స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాటపడుతు న్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీలో పలు పదవులు చేపట్టిన ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. దేశాయిపేట సొసైటీ డైరెక్టర్ గా, ఆత్మ కమిటీ సభ్యునిగా, పార్టీ ఉపాధ్యక్షు డిగా బాధ్యతలు నిర్వహించా రు. కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే ఈసారి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆయన ఆసక్తి చూపుతు న్నారు. ఎన్నికలకు ఇంకా నోటిఫికేషన్ రాకముందే తమదైన శైలిలో ముందు కు సాగుతున్నా రు .బాన్సువాడ నియోజకవర్గంలోనిలోని పలువురు యువకులు ఈ సారి రాజకీయరంగంలోకిఅడుగుపెట్టితమసత్తాచాటాలనితహతహతాలాడుతున్నార న్నారు. విద్యావంతులు, యువకులురాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడే గ్రామాలుఅభివృద్ధిపథంలోకిముందుకువెళతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో పెద్దల ఆశీర్వాదం, గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ బరిలో ఉంటాను అన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన మండల నాయకులు

**సూర్య- నవీపేట్:**

కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకులు సోమవారం హైదరా బాద్ తన నివాసంలో మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. రెండవ విడతలో మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ఆశపడి, నిరాశ చెందిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంత్రి పదవి పై స్పందిస్తూ ఈసారి మంత్రివర్గ విస్తరణలో తప్పకుండ చోటు కల్పిస్తామని కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు వాగ్దానం చేశారని, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సమ న్వయం పాటించాలని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారితో అన్నారని తెలిపారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నవీపేట్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నేతికుంట భగవాన్, నేతికుంట గోపాల్, చల్ల రవీందర్, వసంత్ గంగాధర్ ఉన్నారు.

# అనాథనని నమ్మించి... డబ్బుతో ఉడాయించి...

## - పోలీసులకు చిక్కిన ఖిలాడి లేడీ

**సూర్య బోధన్**

బోధన్ పట్టణ ప్రాంతంలో గత నెల మే 5వ తేదీన ఓ అమ్మాయి పబ్బులేటి సోనీ ప్రత్యూష తాను అనాధ అని తన అకౌంటులో 10 లక్షలు ఉన్నాయని, బ్యాంక్‌కి వచ్చిన నాగన్‌పల్లికి చెంది న శ్రీనివాస్ దంపతులని నమ్మించి, తన అకౌం టు కొన్ని కారణముల వలన పనిచేయడము లేదని చెప్పి తన అకౌంటు నుండి వారి అకౌం టుకి 10 లక్షలు పంపుతానని చెప్పి, అట్టి డబ్బును తీసి ఇవ్వమని వారిని కోరగా, అందుకు వారు ఒప్పుకోని ఆమె అనాధ అని చెప్పగా రాత్రి అట్టి అమ్మాయిని వారి ఇంటికి తీసుకెళ్లారు.రాత్రి సమయంలో అమ్మాయి తన యొక్క అకౌంటు నుండి వారి అకౌంటులో డబ్బులు వేస్తానని అలా వేయడానికి శ్రీనివాస్ భార్య యొక్క అకౌంటు ఎటిఎం కార్డు నెంబరు, పిన్ నెంబరు, సిమ్ కార్డ్ ఇవ్వమని చెప్పాగా, వారు బ్యాంక్ వివరాలు, ఎటిఎం కార్డ్ వివరాలు సిం కార్డ్ ఇచ్చారు. వారికి తెలియకుండ వారి యొక్క అకౌంటు నుండి పబ్బులేటి సోనీ ప్రత్యూష రూ. 7 లక్షల 49 వేల 500 ట్రాన్స్ఫర్ చేసుకొని, ఐరేండ్ల నరేష్ సహాయంతో బ్యాంక్ నుండి డబ్బులు తీసుకొని పారిపోయింది. ఇట్టి విషయమై శ్రీనివాస్ దంప తులు బోధన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసునమోదు చేసి విచారణ చేపట్టి పబ్బులేటి సోనీ ప్రత్యూషని పట్టుకొని ఆమె నుండి రూ. 3 లక్షల 80 వేల నగదు, రెండు ఐ ఫోన్‌లు, ఒక ఒప్పో ఫోన్‌ను స్వాదినం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. పబ్బులేటి సోనీ ప్రత్యూష ఇది వరకు నిజమాబా ద్‌లోని 3వ టౌన్, నందిగామ, మాదాపూర్ పోలీస్ స్టేషన్ (సైబరాబాద్) లలో ఇదే తరహా చీటింగ్ నేరాలు చేసి జైల్‌కి కూడా వెళ్ళి వచ్చిందని పోలీసులు తెలిపారు.ప్రజలు బ్యాంక్‌కి డబ్బులు తీసుకోవడానికి, వేయడానికి వెళ్ళిన సమయంలో ఆపరిచిత వ్యక్తులతో ఎలాంటి వోచర్ వ్రాయించకూడదని, అపరిచిత వ్యక్తులతో బ్యాంక్‌లో ఎటిఎం కార్డ్ వివరాలు, పిన్ వివ రాలు తెలుపకూడదని పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తులు వారికి ఎవరులేరని వారు అనాధాలని చెప్పగా అలాంటి వారిని నమ్మకూ డదని, అట్టి వ్యక్తులను ఇంటికి తీసుకువెళ్లకూ డదని, అట్టి వారికి బ్యాంక్ ఇతర లావదేవిలకు సంబందించిన వివరాలు తెలుపకూడదన్నారు. గుర్తు తెలియని వారి పట్ల బ్యాంక్, ఎటిఎం సెంటర్‌లలో జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులచే ఎటిఎం సెంటర్‌ల నుండి డబ్బులు తీయించుకుంటే ఎటిఎం సెంటర్ నుండి తిరిగి వెళ్ళేటప్పుడు కార్డ్‌ను సరిచూసుకోవాలన్నారు. బ్యాంక్‌లలో గుర్తు తెలియని వ్యక్తుల చేత డబ్బులు లెక్కించడానికి ఇవ్వకూడదని, బ్యాంక్ అదికారులకు మాత్రమే డబ్బులు లెక్కించడానికి ఇవ్వాలన్నారు.



# అంతర్రాష్ట్ర పార్థి దొంగల ముఠా సబ్యులు అరెస్టు

## - రిమాండ్‌కు తరలిపు - నేరాలకుఉపయోగిస్తున్న మారణాయుధాలుస్వాధీనం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




గత ఆరు నెలలుగా కామారెడ్డి, నిర్మల్ మరియు నిజామాబాద్ జిల్లాలలో మరియు జాతీయ రహదారులపై జరుగుతున్న దారి దోపిడిలు మరియు ఇండ్లలో దోపిడి విషయమై గాంధారి పోలీస్ స్టేషన్ నందు Cr.No.83/2025, 82 /2025లలో కేసు నమోదు చేయడం జరిగింది, ఇదే విధంగా పిట్లం, బీర్కూర్, సదాశివనగర్, మద్నూర్, తాడ్వాయి కామారెడ్డి జిల్లా కు సంబంధీచిన పోలీస్ స్టేషన్ల నందు, నిజామాబాద్ జిల్లా కు సంబందించిన ఇందాలవాయి పోలీస్ స్టేషన్ నందు, నిర్మల్ జిల్లాకు సంబంధీచిన సొన్ పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు అయి నవి. ఇట్టి నేరాలలో నిందితులు రహదారులపై ఆగి ఉన్న వాహన దారులను లక్ష్యంగా చేసుకొని వారిపై మారణా ఆయుధా లతో దాడి చేసి దారి దోపిడికి పాల్పడుతూ మరియు రహదారులకి దగ్గరలో ఉన్న గ్రామాలలోని తాళాలు వేసి ఉన్న ఇండ్లను మరియు ఇండ్లలో ఎవరైనా ఉన్నట్టు అయితే వారి పై మారణా ఆయుధా లతో దాడి చేసి ఇండ్లలో దోపిడీలు, దొంగతనాలు చేస్తు న్నారు. ఇట్టి కేసుల విషయములో కామారెడ్డి జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ గారి ఉత్తర్వుల మేరకు డిఎస్పి ఎల్లారెడ్డి గారు కేసులను చేధించుటకై 2 స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. 2 స్పెషల్ టీమ్ లలోని అధికారులు వారి వద్ద ఉన్న కొద్దిపాటి ఆధారాలకు సాంకేతిక పరిజ్ఞానం జోడించి దర్యాప్తును వేగవంతం చేసినారు. ఈరోజు ఉదయం మొండిసడక చౌరస్తా నందు గాంధారి పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గు రు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై బాన్సువాడ నుండి గాంధారి వైపుకు వస్తు పోలీసు వారిని చూసి వారి వాహనాలను వదిలేసి పారిపోతుండగా గాంధారి పోలీసులు అట్టి ముగ్గురిని పట్టుకొని విచారించగా వారు నలుగురు సబ్యుల ఒక మూటగా ఏర్పడినారాని వారు గతంలో పలు నేరాలకు పాల్పడినట్లు తెలిపినారు. ప్రస్తుతం అంతరాష్ట్ర ముఠాలో ముగ్గురు సభ్యులతో పాటుగా నేరానికి సంబం డిచిన సొత్తును కొనుగోలు చేసిన వ్యక్తిని కూడా అరెస్ట్ చేసి కోర్టు యందు హాజరుపర్చడం జరుగుతుంది. పరారీలో ఉన్న ముఠాలోని ఇంకో సభ్యుడుని (A2-నిందితుడు భాస్కర్ చౌహాన్ ఏ భాస్కర్ దాదా రావు పరారీలో ఉన్నట్లు వారు తెలిపారు త్వరలో వారిని కూడా పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. త్వరలో నిందితుడని కూడా పట్టుకుంటాం. అని అన్నారు. వీరిపై గతంలో మహారాష్ట్రలోని ఉద్గిరి రూరల్, నీలంగా పోలీస్ స్టేషన్లో హత్య, హత్యాయత్నం కేసులు నమోదు చేయబడ్డాయని పైన తెలిపిన ముఠా సభ్యులలోని నలుగురు నిందితులను (A1,A3 to A5) లను గాంధారి పోలీసు స్టేషన్ 83 /2025 కేసులో సెక్షన్ 309 (4) BNS (రాబరీ) and Sec 25(1) Arms Act యందు అరెస్టు చేయడం జరిగింది. వీరిని కోర్టు ముందు హాజరు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగింది. స్వాధీ నం చేసుకున్న వాటి వివరాలు.

బంగారం ఆభరణాలు -3 తులలు, వెండి ఆభరణాలు-12 తులలు, కత్తులు-02, ఇనుపరాడ్లు-01, టార్చి లైట్స్-02, పనాలు-02, అడ్జస్టేబుల్ స్పానర్-01,మొబైల్ ఫోన్స్-03.

కేసు దర్యాప్తులో చాకచక్యంగా ప్రదర్శించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సదాశివనార్ సీఐ సంతోష్ కుమార్, SIలు ఆంజనేయులు, రంజిత్, ఉస్మాన్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిసిఎస్ సిబ్బంది అయిన గణపతి, శ్రీనివాస్, రాజేందర్, శ్రావణ్, లక్ష్మీకాంత్, స్వామి, మైస య్య, రవి, మిగతా సిబ్బందిని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, అడిషనల్ ఎస్పీ నర్సిం హారెడ్డి వీరిని అభినందించినారు.



# స్కూటీ డిక్కీలో నుంచి డబ్బు మాయం

**సూర్య- బాన్సువాడ రూరల్**

బాన్సువాడ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో సోమవారం స్కూటీ డిక్కీలో నుంచి రూ. లక్ష తస్కరించిన ఘటన వెలుగు చూసింది. తాడ్కోల్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి బ్యాంకులో నుంచి రూ. లక్ష డ్రా చేసి స్కూటీ డిక్కీలో పెట్టుకున్నాడు. గుర్తుతెలియని వ్యక్తి బ్యాంకు నుంచి గమ నిస్తూ సాయి రెడ్డి వెనుకనే వెళ్ళాడు. కూరగాయలు కొనుగోలు చేస్తున్న సమయంలో డిక్కీలో నుంచి రూ.లక్ష మాయం చేశాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీసీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ తెలిపారు.




# సీనియర్ జర్నలిస్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ పట్ల ప్రజాసంఘాల ఆగ్రహం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్టుకు నిరసనగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు, ప్రజాసంఘాల, విద్యార్థి%జ% సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే సాక్షి సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ రావు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు మాట్లాడుతూ సాక్షి సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు ను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించారు. పత్రిక స్వేచ్ఛ కలిగిన జర్నలిస్టులపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కావాలనే అరెస్టుల పర్వం కొనసాగిస్తుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుట్ర పూరితంగా కేసులు చేస్తూ జర్నలిస్టులను వేధింపులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. కొమ్మినేని శ్రీనివాస్ రావును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా జర్నలిస్టు శ్రీనివాసరావుకు క్షమాపణ చెప్పి కేసులన్నీ కుట్టివేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీపరులకు ఓటేయండి

**సూర్య- బాన్సువాడ.**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజాయితీపరులకు ఓటు వేసి గ్రామా ల్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని సబ్బిడి రమేష్ అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం, నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన రమేష్ ఇప్పుడు నుంచే సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. సోమవారం మీర్జాపూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టో కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగాలంటే ఓటర్లు నిజాయితీ నిబ ద్ధతతో తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందా లంటే విద్యావంతులు, నిజాయితీపరులు పోటీలో ఉండాలన్నారు. ప్రజలు ఓటుకు నోటు తీసుకునే సాంప్రదాయం విడనాడాలని సూచించారు.

# మంత్రివర్గంలో మైనారిటీలకు చోటు లేకపోవడం శోచనీయం

**సూర్య బాల్కొండ**



రాష్ట్ర మంత్రివర్గంలో మైనా రిటీలకు చోటు లేకపోవడం శోచనీయమని బాల్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎంఎ షాహిద్ విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్లో మైనారిటీలకు తప్పనిసరిగా ప్రాతినిధ్యం ఉండేదని, తెలంగాణ సాధిం చుకున్నాక కూడా గత రెండు ప్రభుత్వాల్లో మైనారిటీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండేదని ఆయన గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీలకు ఇంతవరకు అవకాశం ఇవ్వకపోవడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మైనారిటీల పట్ల ఉన్నటువంటి సవతి తల్లి ప్రేమ తెలం గాణ రాష్ట్రంలోని మైనారిటీలు అర్థం చేసుకోవాలని షాహిద్ కోరారు.